శ్రీ చిన్న తాతయ్య ,

మిషన్ డైరెక్టర్, మెప్మా

సర్క్యులర్ నెం.450/NUHM/ D2/2014 తేది : 12 /12/2017

**విషయము:** మెప్మా- ఆరోగ్యము & పౌష్టికాహారం — ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలతో మాస్/విమెన్ హెల్త్ క్లబ్ ల అనుసంధానం—నిర్వహించుట కొరకు — మార్గదర్శకాలు జారీచేయుట — గురించి.

**సందర్భము:** NUHM స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ లెటర్ — ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలవద్ద ఉచిత సేవలు — 24-11-2017.

************

పట్టణ పేదరిక నిర్మూలన కొరకు వినూత్నమైన పథకాలతో పట్టణ పేదలకు వివిధ జీవనోపాధుల కల్పన ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయటంతో పాటు పేదరిక మూలకారకాలైన విద్య, ఆరోగ్యం మరియు సామాజిక భద్రత వంటి అంశాలపైన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పనిచేస్తున్న విషయం అందరికీ విదితమే. గౌరవ ముఖ్యమంత్రి గారు సూచించిన విధముగా పేదలందరినీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయుటకు మెప్మా సంస్థ ఆరోగ్య సంబంధిత వివిధ శాఖలతో అనుసంధానం ఏర్పాటుచేసుకుని ఆరోగ్య కల్పనకు కృషిచేస్తున్నది. దీనిలో భాగంగా మెప్మా సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ స్లమ్ లెవెల్ ఫెడరేషన్ నందు రెండు మహిళా ఆరోగ్య సమితులను ఏర్పరుస్తూ, ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 10,368 మహిళా ఆరోగ్య సమితులను ఏర్పరచటమైనది. వీటిద్వారా పట్టణ పేదలకు సామాజిక ఆరోగ్యం, వ్యక్తిగత ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు పౌష్టికాహార ప్రాదాన్యతలపై అవగాహన కల్పిస్తున్నారు. వీటితోపాటు ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు అమలుచేస్తున్న పథకాలు మరియు కార్యక్రమాలలో పట్టణ పేదల భాగస్వామ్యాన్ని పెంచుటకు కృషిచేస్తున్నారు.

దీనికనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని 54 మునిసిపాలిటిలలో 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేయడమైనది. ఈ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలో ఈ క్రింది తెల్పిన ప్రయోజనాలు ఉచితంగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించుటకు సిద్ధంచేయడమైనది.

- పూర్తిస్థాయి మెడికల్ ఆఫీసర్ (డాక్టర్) ప్రతీ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రములో నియమించబడి ఉదయంనుండి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఆదేశించటమైనది.
- నర్సులు, ల్యాబ్ అసిస్టెంట్స్, సహాయక సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించడమయినది.
- అన్ని రకముల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, మలేరియా, డెంగ్యూ వంటి 30 రకాల పరీక్షలను చాలా నాణ్యవంతంగా పూర్తి ఉచితంగా చేయు ల్యాబ్ ను ఏర్పాటుచేయడమైనది.
- టెలి-కన్సల్టెన్సీ పద్ధతిలో సీనియర్ స్పెషలిస్ట్ లద్వారా కార్డియాలజీ, ఎండోక్రినాలజి, ఆర్థోపెడిక్స్ మరియు జనరల్ మెడిసిన్ వంటి వ్యాధులకు సలహాలు మరియు సంప్రతింపులు ఇవ్వబడును. వ్యక్తిగత శ్రద్ధతో ప్రతిఒక్కరికీ వారి సమస్యలకు సరైన పరిష్కారములు మరియు కౌన్సిలింగ్ చేయబడును.
- అవసరమైన అన్నిరకముల మందులు ఉచితముగా ఇవ్వబడును.
- అవసరమైన అన్నిరకముల నిర్ధారణ (Daignostic) పరీక్షలు ఉచితముగా చేయబడును.
- ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రములు 365 రోజులు రెండుషిఫ్ట్ లుగా ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మరియు సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేయును.
- గర్భిణీ స్త్రీలకు ప్రతీ నెలా చేయు అన్నిరకముల పరీక్షలు మరియు చికిత్సలు ఉచితముగా చేయబడును.
- బాలింతలకు అవసరమైన అన్నిరకముల పరీక్షలు మరియు చికిత్సలు ఉచితముగా చేయబడును.
- 0-5 సంవత్సరముల పిల్లలకు అవసరమైన అన్నిరకముల టీకాలు (ఇమ్మ్యునైజేషన్) ఉచితంగా వేయబడును.
- ప్రస్తుత సమాజంలో అందరినీ పట్టిపీడిస్తున్న రక్తపోటు (BP), మధుమేహం (షుగర్) వంటి వ్యాధులకు ఉచితముగా చికిత్సనందిస్తూ, మందులు కూడా ఉచితముగా ఇవ్వబడును.
- అంటురోగాలు, జీవన శైలి వ్యాధులు వంటి ప్రత్యేక జబ్బులకు కూడా ప్రత్యేకంగా చికిత్స అందించబడును.

* చాలా పరిశుభ్రమైన వాతావరణంలో వేచియుండు గదులు కూడా అన్నిరకముల వసతులతో ఏర్పాటుచేయడమైనది. మంచినీటి సౌకర్యము కల్పించబడినది. పరిశుభ్రమైన మరుగుదొడ్డులు ఏర్పాటుచేయబడినవి.

వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ ప్రజలకు వీటిపైన సరైన అవగాహన లేక, ముందుగా పేర్కొన్నట్లు అపోహలుతో, అనుమానాలతో మరియు ఈ ఆరోగ్య కేంద్రాలు ఎక్కడున్నవి అనేది తెలియక పట్టణ పేదలు వీటిని ఆశించినవిధంగా ఉపయోగించుకోవడం లేదనేది నిష్ఠురసత్యం. కోటానుకోట్ల రూపాయలను ప్రభుత్వం పేదలకొరకు ఆరోగ్య వసతులు కల్పిస్తున్నప్పటికీ సరైన అవగాహనలేక వాటిని ఉపయోగించుకోలేక పోవడంతోపాటు, ఆరోగ్యాన్ని కాపాడుకునే క్రమంలో అప్పులపాలయి మరింతపేదరికంలోకి నెట్టబడుతున్నారు. పట్టణ పేదరిక నిర్మూలనకు విశేష కృషిచేస్తున్న పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా), ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలకు మరియు పట్టణ పేదలకు మధ్య ఉన్న అవగాహనాలేమి అనే అగాధాన్ని పూడ్చి పట్టణ పేదలకు మెరుగైన ఆరోగ్యం అందించి తద్వారా పట్టణ పేదరికాన్ని నిర్మూలించుటకు వ్యూహాన్ని రచించింది.

***ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల అమలుకు వ్యూహం:***

* పట్టణంలో ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను మాపింగ్ చేయుట.
* వాటి చిరునామాలతో కూడిన రూట్ మ్యాప్ ను మరియు వాటి సేవలను తెలిపే కరపత్రాలను ప్రతీ పట్టణ పేద కుటుంబానికీ అందించుట.
* మహిళా ఆరోగ్య సమితుల ద్వారా మరియు ఆరోగ్య రిసోర్స్ పర్సన్స్ ద్వారా ప్రతీ పట్టణ పేద కుటుంబం దగ్గరకు వెళ్లి వారికి ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం గురించి అక్కడ అందించు సేవల గురించి తెలియచేయడం.
* ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వద్ద నెలకొకసారి నిపుణులైన డాక్టర్లు మరియు వైద్య సంస్థల సహకారంతో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేసి అక్కడకు చుట్టుప్రక్కల ఉన్న పేదల నివాసాలనుండి ప్రజలందరూ హాజరయ్యేలా చేయుట.
* ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు, మెడికల్ ఆఫీసర్లు మరియు ఆ ప్రాంత పట్టణ సమాఖ్య/స్లమ్ సమాఖ్య ప్రతినిధులతో మరియు ఆ ప్రాంత ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలను ఏర్పాటుచేయుట.

- ఎస్.హెచ్.జి./ఎస్.ఎల్.ఎఫ్./టి.ఎల్.ఎఫ్. సమావేశాల ఎజెండా పాయింట్లులో ప్రాధాన్య చర్చా పాయింట్ గా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను చేర్చుట.
- ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల సేవలను మరియు చిరునామాను వివరించే గోడపత్రికలను మునిసిపాలిటివద్ద, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వద్ద, మునిసిపల్ స్కూల్ దగ్గర, నీటి కుళాయిల దగ్గర, పెన్షన్లు ఇచ్చేచోట, రేషన్ షాపుల వద్ద, ఆటోలపైన అంటించి ప్రచారం చేయుట మరియు స్థానిక టి.వి. చానెల్స్ మరియు సినిమా థియేటర్లలో ప్రకటనల ద్వారా ప్రచారం చేయుట.
- మునిసిపల్ స్కూల్ పిల్లలను దగ్గరలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల వద్దకు సందర్శన నిమిత్తం తీసుకుని వెళ్ళుట మరియు పిల్లల తల్లి తండ్రులను సందర్శనకు వచ్చేలా ప్రేరేపించుట.
- సామాజిక ఆధారిత ఆసుపత్రి నిర్వహణా పర్యవేక్షణ కమిటీని ఏర్పాటుచేయాలి. దీనిలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్థానిక ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు మరియు పట్టణ మహిళా ఆరోగ్య క్లబ్ లను సభ్యులుగా చేర్చుకుని నిరంతరం పర్యవేక్షించుట.
- మెప్మా సంస్థ ఆధ్వర్యంలోని విమెన్ హెల్త్ క్లబ్ ద్వారా ప్రతీ నెలా స్థానికంగా ఉన్న ఒక అనారోగ్య అంశంపై లేదా సూచించిన అంశంపై ఒక హెల్త్ క్యాంపు ఏర్పాటుచేస్తున్నాము. ఈ హెల్త్ క్యాంపును దగ్గరలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రము వద్ద ఏర్పాటుచేసినట్లయితే అక్కడకు వచ్చిన కమ్యూనిటీ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రము లోని సౌకర్యాలు, వసతులపై అవగాహన పెంచుకోవటంతో పాటు వారితో పాటు మరికొంతమందిని ఆ కేంద్రము వద్దకు తీసుకు రావటానికి వీలవుతుంది. మరియు హెల్త్ క్యాంపుకు వచ్చిన వారికి అక్కడే అన్నిరకముల చికిత్సలు, పరీక్షలు, మందులు ఉచితముగా ఇప్పించుటకు వీలవుతుంది. అందుకనే ఇకపైన జరిపే అన్ని హెల్త్ క్యాంపులు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రము వద్ద జరపవలెనని ఆదేశించటమైనది.
- హెల్త్ రిసోర్స్ పర్సన్ (HRP) లు మాస్ ల బలోపేతం కొరకు క్షేత్రస్థాయిలో పర్యటించేటప్పుడు మాస్ సభ్యుల నుండి గానీ లేదా ప్రత్యక్షంగా గానీ గుర్తించిన దీర్ఘకాళిక రోగ గ్రస్తులు, రక్తపోటు, మధుమేహ బాధితులు, గర్భిణీ, బాలింత మరియు ౦-౫ సంవత్సరాల పిల్లలను దగ్గరిలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల వద్దకు తీసుకుని వచ్చేలా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, జిల్లా హెల్త్ & న్యూట్రిషన్ స్పెషలిస్ట్ లు మరియు సి.ఎం.ఎం./టి.ఎం.సి.లు తగు చర్యలు తీసుకోవలెను.

* ప్రతీ సంఘ మహిళకు ఖచ్చితంగా హెల్త్ ప్రొఫైల్ చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించటమైనది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల తో అనుసంధానమై రోజుకి కనీసం 50 మంది మహిళలకు మాస్టర్ హెల్త్ చెక్-అప్ చేయించవలెను. దీనికి అవసరమైన హెల్త్ కార్డు, బ్రోచర్ మరియు ఇతర అవసరమైన ఖర్చులు ఏమైనా ఉంటె వాటిని మహిళా ఆరోగ్య సమితులలో ఉన్న అన్-టైడ్ ఫండ్ నుండి వినియోగించుకోగలరు.

పైన తెల్పిన కార్యక్రమాలను అన్ని జిల్లాల మరియు జి.వి.ఎం.సి. పథక సంచాలకులు మరియు వి.ఎం.సి. పదాధికారులు మహిళా ఆరోగ్య సమితుల ద్వారా పట్టణాలలో పైన తెల్పిన కార్యక్రమాలను అమలుపరచుటకు సంబంధిత కార్యాచరణ ప్రణాళికలను అమలుకు యోగ్యమైనదిగా తయారుచేసి మిషన్ డైరెక్టర్ మెప్మా వారికి పంపవలెనని ఆదేశించడమయినది.

మిషన్ డైరెక్టర్ 12.12.2017

మెప్మా

ప్రతి:-

* పథక సంచాలకులందరికీ, మరియు జి.వి.ఎం.సి.,, వి.ఎం.సి. పదాదికారికి.
* నఖలును NHM-AP, Dated 24.11.2017 E-Mailకు తీసుకున్న చర్యలను తెలిపేందుకు పంపడమైనది.